# గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించండి

**నిర్వాసిత ప్రాంత ప్రజల పట్ల సింగరేణి సంస్థ చిన్న చూపు సరికాదు**

**స్వతంత్ర జడ్పిటిసి అభ్యర్థి పాల్వంచ దుర్గ**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** సింగరేణి ప్రభావిత గ్రామ మైన పెద్దపల్లిలో గిరిజన ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో సింగరేణి సంస్థ పూర్తిగా వైఫల్యం చెందిందని, స్వతంత్ర జడ్పిటిసి అభ్యర్థి పాల్వంచ దుర్గ విమర్శించారు. ఈ మేరకు ఆమె బుధవారం ఆమె రామానుజవరం పంచాయతీ పరిధిలోని పెద్దపెల్లి సింగరేణి భూ నిర్వాసిత గ్రామాన్ని సందర్శించి, గ్రామస్తుల ఇబ్బందులను అడిగి తెలుసుకుని మాట్లాడారు. ఓపెన్ కాస్ట్ నిర్మాణంలో భాగంగా తమ భూములన్నీ తీసుకొని, తమకు సరైన నష్టపరిహారం చెల్లించ లేదని, తమకు కూడు గూడు కల్పించకుండా సింగరేణి సంస్థ తమకు అన్యాయం చేసిందని బాధితులు కన్నీటి పర్యాంతమై దుర్గకు తమ గోడునువినిపించారు. అనంతరం దుర్గ మాట్లాడుతూ పెద్దిపల్లి గిరిజన గ్రామం పట్ల సింగరేణి సంస్థ సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. లక్షలాది రూపాయలతో భూ నిర్వాసిత గ్రామాలకు సదుపాయాలు కల్పిస్తున్నామని చెబుతున్న సింగరేణి అధికారులు పేద గిరిజన ప్రజలు నివాసం ఉండే గ్రామంలో మాత్రం కనీస మౌలిక వసతులు కల్పించలేదని మండిపడ్డారు. గిరిజన ప్రజలంటే సింగరేణి అధికారులకు చిన్న చూపా అని ఆమె ప్రశ్నించారు. అమాయక ఆదివాసి గిరిజనుల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని, ఇంటి సౌకర్యం, కరెంట్ సౌకర్యం కల్పించాలని, గ్రామంలో రోడ్లు వేయించాలని, విద్యార్థులు చదువుకోవడానికి సింగరేణి సంస్థ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామంలో నిరుద్యోగ యువతకు సింగరేణి మెడికల్, వీటిసి చేపించి ఓబీ కంపెనీలలో ఉపాధి కల్పించాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె కోరారు.

## మణుగూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసి సంక్షేమ

# పరిషత్ మణుగూరు మండల నూతన కమిటీ ఎన్నిక




**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మండల కేంద్రంలో ఈరోజు జరిగిన ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశంలో మణుగూరు డివిజన్ కమిటీ అధ్యక్షుడు సోలం హరి శంకర్, ప్రధాన కార్యదర్శి తుర్రం రవికుమార్ ఆధ్వర్యంలో మణుగూరు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల అధ్యక్షుడుగా మడి రమేష్, ప్రధాన కార్యదర్శిగా మడకం ప్రసాద్, ఉప అధ్యక్షులుగా కొండ్రు నాగేందర్ కంగాలా ప్రవీణ్, గౌరవ అధ్యక్షుడు కొమరం కోటి, కోశాధికారిగా మడకం ప్రవీణ్, మండల కార్యదర్శిలుగా వడ రాంబాబు, గొగ్గాల కొటేశ్, గనిబొయిన రాము, సుతారీ సురేష్, సోలం సంపత్, సోలం కుమార్ స్వామీ, వంక మల్లయ్య, వంక శేఖర్, బొడిక శ్రీను, ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన మణుగూరు మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శు, మడి రమేష్, మడకం ప్రసాద్ మాట్లాడుతూ నాడు పాలక ప్రభుత్వాలు ఆదివాసి హక్కులను చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారు. మా ఆదివాసుల రక్షణ కోసం భారత ప్రభుత్వం కల్పించిన 1/70, చట్టం, పీసా చట్టం1976, అమ్మలకు నోచుకోవడం లేదు. మా ప్రాంతంలో ఆదివాసి హక్కులకు చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతర శక్తులు, గిరిజనేతర రాజకీయ పార్టీల సంస్థలు, బహుళ వ్యాపారాలు చేస్తూ, బహులా అంతస్తులను నిర్మాణం చేస్తూ, ఖనిజ సంపదలను కొల్ల గొడుతు మా ఆదివాసి సమాజాన్ని దోచుకుంటున్నారు వాపోయారు. అలాగే నేడు రాష్ట్రంలో జరుగుతున్న ఎస్టీ జాబితా నుండి లంబాడాను తొలగించాలని బలమైన డిమాండ్ ఆదివాసి సమాజంలో మొదలు అయినది అని దొడ్డి దారిలో వచ్చి మా రిజర్వేషన్ ఫలాలు తింటున్న వలస వాదులను తరిమికొట్టే రోజులు అతి త్వరలో రాబోతున్నాయని దీనికి ఆదివాసి ప్రజానీకం ఒక బలమైన న్యాయ పోరాటం చేయవలసిందని చెప్పడం జరిగింది మరియు ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక సంస్థల ఎన్నికలలో గిరిజనేతరుల రిజర్వేషన్లు రద్దు చేయాలని నా ఆదివాసీల హక్కుల చట్టాలను అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నము. ఈ కార్యక్రమంలో నూతన మండల కమిటీ సభ్యులు మరియు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పరిమితిని మించి క్వారీ లోతు తవ్వుతున్న కంకర్ మిల్లు

**ఓవర్ బ్లాస్టింగ్లతో క్రాక్ ఇస్తున్న ఇల్లు**

**నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరిస్తున్న మైనింగ్ శాఖ**





**సామాన్యుడి అస్త్రం వైరా :** ఏన్కూర్ మండల పరిధిలో గల గార్ల ఒడ్డు గ్రామంలో కంకర్ మిల్లు నిర్వాహకుల తీరు పై గ్రామ ప్రజలలో తీవ్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి . కంకర మిల్ నిర్వాహకులు మైనింగ్ శాఖ అధికారులు ఇచ్చినటువంటి పరిమితిని మించి లోతుగా త్రోవుతున్నారు. వారు రాయి కోసం ఓవర్గా బ్లాస్టింగ్ లు చేస్తున్నారు బ్లాస్టింగ్ చేసినప్పుడు ఆ రాళ్లు పక్కనే ఉన్నటువంటి పంట పొలాల్లో పడుతున్నాయి. రైతులు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారు. ఈ యొక్క కంకర మిల్లు ఊరికి దగ్గరలో ఉండటం బ్లాస్టింగ్ చేసినప్పుడు చాలా ఇళ్ళు గోడలు క్రాక్ వస్తున్నాయని అలాగే ఎల్ఈడి టీవీలు సైతం కాలిపోతున్నాయి. బ్లాస్టింగ్ చేయటానికి వాడేటువంటి బాంబులో కెమికల్స్ అవి పేలిన సమయంలో గాలిలో పొల్యూట్ అవుతూ ఊరికి దగ్గరలో ఉండేటువంటి ప్రజలకి దుర్వాసన వస్తూ ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ క్వారీల చుట్టూ పచ్చని వాతావరణం ఉండటం వలన మేకలు గొర్రెల మందలు మేతకు అటుగా వెళ్ళినప్పుడు ఆ క్వారీలో జారిపడుతూ అలాగే ఆ మూగ జీవాలు క్వారీలో ఆగినటువంటి నీళ్లు తాగటానికి వెళ్లి నీటిలో పడి ప్రాణాలు కోల్పోతున్నాయి. అయినప్పటికీ వారు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఆ క్వారీలలో రాళ్లు తీసుకొని క్రషింగ్ చేస్తూ వాటిని అమ్ముకొని సమ్ము చేసుకుంటున్నారు. ఆ కంకర మిల్లుకు వెళ్ళేటటువంటి దారి పంట పొలాలకు ఆనుకొని ఉండటం రోజు ఆ దారిలో అధికంగా టిప్పర్లు తిరగటం వలన టిప్పర్లు వెళ్లే వేగానికి మట్టి దువ్వారం గాలికి లెస్తూ పక్కనే ఉన్నటువంటి పంట పొలాల మీద పడుతూ పంట పొలాలు వేసేటువంటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అలాగే ఆ దారికి వాహనాల తాకిడి ఎక్కువగా ఉండటం వలన దారి అంతా గుంతల మయంగా మారింది. రైతులు అదే దారిన వెళ్ళవలసి రావటం ఆ గుంటలు పడిన దారిలో వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గురించి రైతులు ప్రజలు సంబంధిత ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోకవటం ప్రజలు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నత అధికారులు కంకర మిల్ నిర్వాహకుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అసలేం జరుగుతుంది...

**ఫ్రీ ప్రైమరీ స్కూల్ తరలిస్తుంటే ఏం చేస్తున్నారు..**

**ఎమ్మెల్యే అనుచరుడి కూతురు లబ్ధికోసం మా పాఠశాల తరలిస్తారా..?**

**రాజకీయనాయకుల మౌనం ఎందుకు...?**

**నోటిఫికేషన్లు ఎందుకు ఇచ్చారు... టీచర్ ఆయా పోస్టులకు దరఖాస్తు ఎందుకు తీసుకున్నారు..**

**మా పాఠశాల మా హక్కు అని ఉద్యమిస్తాం..**

**ఎక్లాస్ ఖాన్ పేట బిఆర్ఎస్ యువనాయకుడు పసుల ప్రవీణ్ ధ్వజం..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** సర్వశిక్ష అభియాన్ కింద ఏర్పాటు చేయాలనుకున్న ఫ్రీ ప్రైమరీ స్కూల్ వ్యవహారం కేశంపేట మండలంలో చర్చనీయాంశంగా మారింది. తమ గ్రామంలో ఏర్పాటు కావలసిన ప్రైమరీ స్కూల్ వ్యవహారంలో ఒక కాంగ్రెస్ కార్యకర్త కోసం ఎమ్మెల్యే లికిత పూర్వకంగా సెంటర్ను వేరే గ్రామానికి తరలించాలని కోరీ అందుకు తగ్గట్లుగా అధికారుల నుండి ఆర్డర్ లు పొందుతుంటే గ్రామంలో ఉన్న రాజకీయ నాయకులు చోద్యం చూస్తున్నారా ..? అని ఎక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నేత పసుల ప్రవీణ్ మండిపడ్డారు. అసలు గ్రామంలో ఏం జరుగుతుంది...? అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే కు అనుకూలంగా ఉన్నారు అనుకుంటే.. ప్రతిపక్ష టిఆర్ఎస్ నాయకులు ఈ విషయంలో నోరెందుకు మెదపడం లేదనే ప్రశ్నలు ఉత్పనమవుతున్నాయంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. కేశంపేట మండలంలోని ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో ఫ్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటుకు టీచర్, ఆయా పోస్టులకు సెప్టెంబర్ 1 న నోటిఫికేషన్ ఇవ్వగా అందుకు ఆ గ్రామం నుండి చదువుకున్న నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ వ్యవహారంలో షాద్ నగర్ ఎమ్మెల్యే లెటర్ ఆధారంగా ఆ సెంటర్ సంగెం గ్రామానికి మార్పు చేయడం అందుకు తగ్గట్లుగా సెప్టెంబర్ 19 న నోటిఫికేషన్ ఇవ్వడం ఆ గ్రామం నుండి కూడా ఒక్కరే దరఖాస్తు చేసుకోవడం వంటి సంఘటనలు చూసి కూడా ఎక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన అధికార, ప్రతిపక్ష నాయకులు చడి చప్పుడు చేయకుండా ఎందుకు మౌనం వహిసున్నారని పసుల ప్రవీణ్ ప్రశ్నిస్తున్నాడు. ఉన్న విద్యార్థులకే సరైన పాఠశాల భవనం లేక సంగెం గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారని, ఒకరి స్వార్థం కోసం తమ ఇష్టం వచ్చినట్లు అధికార పార్టీ నాయకుడు ప్రవర్తిస్తుంటే అడ్డుకోవాల్సిన వారు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యే అనుచరుడి కూతురు లబ్ధి కోసం ఏకంగా గ్రామం నుండి ఫ్రీ ప్రైమరీ స్కూల్ సెంటర్ ని తరలిస్తారా అని ప్రశ్నిస్తున్నాడు. ఒకవేళ సంగెం గ్రామానికే ఫ్రీ ప్రైమరీ స్కూల్ అవసరం ఉంటే ముందుగా అదే ఊరు సెలెక్ట్ చేసి ఉండాల్సిందని , అలా చేయకుండా ఎక్లాస్ స్కాన్ పేట గ్రామాన్ని ఎంచుకుని ఆ తర్వాత ఇలా చేయడం గ్రామస్తులను చిన్నచూపు చూడడమేనని అభిప్రాయపడ్డారు. సర్వ శిక్ష అభియాన్ అనేది పూర్తిగా కేంద్రప్రభుత్వం పథకం అని దీన్ని కూడా తమ స్వార్థ రాజకీయాలకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటని ఇలా జరగడాన్ని వ్యతిరేకించకుండా రాజకీయ నాయకులు మౌనంగా ఉండడం శోచనీయమన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు కోర్టులను ఆశ్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## చౌడారం గ్రామంలో అంగన్వాడీ సెంటర్ 1 లో పోషణ వరోచవాలు



**సామాన్యుడి అస్త్రం జనగామ:** చౌడారం గ్రామంలో అంగన్వాడీ సెంటర్ 1 లో పోషణ వరోచవాలు జనగామ మండలం చౌడారం గ్రామంలో ఈ రోజు అంగన్వాడీ కేంద్రం 1 సెంటర్ లో బుధవారం పోషణ వరోచవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశం లో పంచాయతీ కార్యదర్శి కన్నరాజు టీచర్లు సిహెచ్. జగదాంబ, ఎం .రేణుక, ఎ.ఎన్.ఎం.వసంత, ఆశ, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు,కిషోరబలికలు, పాల్గొన్నారు.

## అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో శ్లోక్ దైవిక్, శర్విన్ దివిత్ కవల సోదరుల జన్మదిన వేడుకలు

**క్వింటా బియ్యం, సహా పంక్తి భోజనాలు, పండ్లు పంపిణీ**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు ఏరియా సింగరేణి కార్మికుడు ఓసి-2 ఎస్ అండ్ డి ఎలక్ట్రికల్ మెయింటినెన్స్ సెక్షన్ లో పనిచేస్తున్న నాగుల సతీష్ రజిత దంపతుల కవల సోదరులు శ్లోక్ దైవిక్, శర్విన్ దివిత్ జన్మదిన వేడుకలు అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమానికి క్వింటా బియ్యాన్ని వితరణగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు వృద్ధులకు సహా పంక్తి భోజనాలు పండ్లు పంపిణీ చేశారు. చిన్నారులకు వృద్ధులు, బంధుమిత్రులు ఆశీస్సులు అందజేయడంతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సేవా సమితి సభ్యులు యస్డి నాసర్ పాషా మాట్లాడుతూ సతీష్ రజిత దంపతుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం తమ చిన్నారుల జన్మదిన వేడుకలు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగుల సతీష్, రజిత, ఉత్తమ సామాజిక సేవా కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత నాగుల జ్యోతి, దాతల కుటుంబ సభ్యులు ఆశోద పద్మ, నాగుల సుగుణ, వెంకటి, రవికుమార్, మహేష్, గాయత్రి, వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి మార్కెట్ చైర్మన్ సన్మానం

**మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చి రామ్ నాయక్**



**సామాన్యుడి అస్త్రం అక్టోబర్ వైరా :** ఏన్కూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరామ్ నాయక్, నూతనంగా ఏర్పాటు అయిన ఏన్కూర్ ప్రెస్ క్లబ్ అధ్యకుడు అయిన ధీరావత్ సందీప్ నాయక్ ని సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమస్యలని ప్రభుత్వానికి అద్దం లా చూపించి పరిష్కారం చూపించే విలేకరులు ఇంకా మరెన్నో సమస్యల కోసం పోరాడుతు ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఫ్రీ ప్రైమరీ స్కూలు తరలిస్తుంటే చూస్తూ కూర్చోం..

**ఎక్లాస్ ఖాన్ పేట పాఠశాలకు దశాబ్దాలు చరిత్ర..**

**ఎందరికో నవోదయ, గురుకులాలలో సీట్లు మరెందరో ఉన్నత ఉద్యోగాలలో ప్రజలకు సేవలు...**

**బీఆర్ఎస్ నేత దినేష్ నాయక్..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామం నుంచి ఫ్రీ ప్రైమరీ స్కూల్ ను తరలిస్తూ ఉంటే చూస్తూ కూర్చోలేమని బీఆర్ఎస్ యువ నాయకులు దినేష్ నాయక్ హెచ్చరించారు. తమ గ్రామంలోని పాఠశాలకు దశాబ్దాల చరిత్ర ఉందని తెలిపారు. ఇక్కడ చదువుకున్న వారు ఉన్నత ఉద్యోగాలలో ప్రజలకు సేవలు అందిస్తున్నారని వివరించారు. ఎక్లాస్ ఖాన్ పేట ప్రభుత్వ పాఠశాల ప్రధానంగా గిరిజనుల కు ఎంత గానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇలాంటి విద్యాలయం నుంచి ఫ్రీ ప్రైమరీ పాఠశాలను తరలించడానికి చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల పాఠశాలలో విద్యార్థుల శాతం పెరగడానికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను స్వాగతిస్తామని అలాగే ఒక దగ్గర ఏర్పాటు చేయదలచిన పాఠశాలను మరో దగ్గరికి తరలిస్తే మంచిది కాదని హితవు పలికారు.

